www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 16 మార్చి 2023
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ



పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలన


భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఒ

ప్రజాశక్తి-రాజోలు

చింతలపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో మధ్యాహ్న భోజన పథకం అమలును బుధవారం రాజోలు ఎంపిడిఒ ఎన్.బాలాజీ పరిశీలించి, మెనూను పర్యవేక్షించారు. ఇందులో భాగంగా బియ్యం, గుడ్లు స్టోరేజీ పాయింట్లను పరిశీలించారు. వంట చేసే ప్రాంగణాన్ని ఎమ్‌డిఎమ్ నాణ్యతను రుచి చూసి సంతృప్తి వ్యకంచేశారు. అనంతరం విద్యార్థుల మరుగు దొడ్లను పరిశీలించారు. ఈ బృందంలో స్థానిక సర్పంచ్ మట్టా ప్రసన్న కుమారి, విశ్రాంతి ఎంఇఒ జొన్నలగడ్డ గోపాలకృష్ణ, నాగబాబు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో ఇంటర్‌మీడియట్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. పరీక్షల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. వివరాలుఇవి..

అమలాపురం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లావ్యాప్తంగా బుధవారం నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. బుధవారం ప్రారంభమైన మొదటి సంవత్సరం పరీక్షలకు విద్యార్థులు 11,377 మంది హాజరు కావలసి ఉండగా 10,965 మంది హాజరయ్యారు. 412 మంది పరీక్షకు హాజరు కాలేదు.ఒకేషనల్ విద్యార్థులు 2542 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 2244 మంది విద్యార్థులు హాజరయ్యారు. 298 మంది విద్యార్థులు హాజరు కాలేదు. జిల్లా వ్యాప్తంగా వీరికి 38 కేంద్రాలను అధికారులు పరీక్షలు నిర్వహించారు. పగటిపూట అధికఉష్ణోగ్రతలు నమోదవుతున్న కారణంగా పరీక్ష కేంద్రాల వద్ద వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో సిబ్బంది వైద్య శిబిరాలు నిర్వహించారు. అభ్యర్థులకు ఒఆర్ఎస్ ప్యాకెట్లు, మందులు అందజేస్తున్నారు. ఏప్రిల్ 4నపరీక్షలు ముగిసేవరకు విద్యుత్తు సరఫరాకుఅంతరాయం లేకుండా చూడాలని ఉన్నతాధికారులు ఇప్పటికే ట్రాన్స్‌కో అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా తొలి రోజు పరీక్షలు ముగిశాయి.

మండపేట ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. మండపేట పట్టణంలోని ఏడు పరీక్షా కేంద్రాలు ఏడిద రోడ్డులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆదిత్య, ఎంపిఎస్, విద్యావికాస్, విజ్ఞాన్, వైష్ణవి ఒకేషనల్ కాలేజీలలో బుధవారం మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 1688, ఒకేషనల్ విద్యార్థులు 415 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా జనరల్ విద్యార్థులు 40, ఒకేషనల్ విద్యార్థులు 58 మంది మొత్తం గాను 98 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు గైర్హాజరయ్యారు. తొలిరోజు సెకండ్ లాంగ్వేజ్ తెలుగు, హిందీ, సంస్కృతం, ఒకేషనల్ విద్యార్థులు జనరల్ ఫౌండేషన్ కోర్స్ పరీక్షలను రాశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. గురువారం ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థులు 1524 మంది, ఒకేషనల్ విద్యార్థులు 506 మంది మొత్తం గాను 2030 మంది విద్యార్థులు సెకండ్ లాంగ్వేజ్ తెలుగు, హిందీ, సంస్కృతం, ఒకేషనల్ విద్యార్థులు జనరల్ ఫౌండేషన్ కోర్స్ పరీక్షలు రాయనున్నారు.


అమలాపురం విద్యానిధి కాలేజీలో పరీక్ష రాసేందుకు వెళుతున్న విద్యార్థులు


మండపేటలో హాల్ టికెట్ నెంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు

ఏప్రిల్ 5న చలో ఢిల్లీ జయప్రదానికి పిలుపు


సమావేశంలో మాట్లాడుతున్న కారెం వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-కాట్రేనికోన

వచ్చే నెల ఐదున జరగనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. కాట్రేనికోన మండలం సిఐటియు జనరల్ బాడీ సమావేశం స్థానిక సిఐటియు ఆఫీస్ వద్ద విపర్తి మోహన్ రావు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు ప్రతినిధిగా పాల్గొని మాట్లాడుతూ ఏప్రిల్ 5న చలో ఢిల్లీ ముఖ్య ఉద్దేశం వివరించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో వచ్చిన దగ్గర నుంచి కార్మిక, కర్షక ,రైతు, ప్రజా వ్యతిరేక విధానాలు చాలా వేగంగా అమలు చేస్తున్నారని దీని అడ్డుకట్ట వేయడానికి ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని తలపెట్టామని తెలియజేశారు. 2023- 24 సంవత్సరం సంబంధించి కేంద్ర బడ్జెట్ లో వ్యవసాయానికి, కార్మిక వర్గానికి, విద్యకు, వైద్యానికి అన్యాయం చేశారని దీని వల్ల ప్రజలపై భారం పడుతుంది తప్ప ఉపశమనం కలగవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జనాభా పెరుగుతున్న సమయంలో ఖర్చులు పెరుగుతున్నాయి, అవసరాలు పెరుగుతున్నాయి అవసరాలను బట్టి బడ్జెట్ పెంచకపోగా కుదిస్తున్నారనిఅన్నారు. ఈ సమావేశంలో చలో ఢిల్లీ కార్యక్రమం కోసం ముద్రించిన కరపత్రాలను గ్రామ గ్రామాన అన్ని సంఘాలు కార్మికుల దగ్గరకు తీసుకుపోవాలని సమావేశం నిర్ణయం చేశారు. చలో ఢిల్లీ జయప్రదం చేయడం కోసం ప్రజలంతా సహకారం చేయాలన్నారు. మార్చి ఎనిమిదో తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు నిర్వహించాయి. కానీ మహిళ మీద దాడులు మాత్రం అరికట్టలేకపోతున్నారని విమర్శించారు. ఈ మధ్యకాలంలో మహిళలపై దాడులు పెరిగిపోతున్నాయని, వీటిని అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శిం చారు. సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం అధ్వర్యంలో పురుషునితో సమాన హక్కులు కల్పించాలని, మహిళకు 33శాతం రిజర్వేషన్ కల్పిం చాలని పోరాటాలు జరుపుతున్నా అధికారంలో ఉన్న ప్రభుత్వాలు మాత్రం పట్టించుకోవడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి విత్తనాల రాంబాబు, అంగన్‌వాడీ యూనియన్ మండల నాయకులు ఎస్.దుర్గ మహేశ్వరి మాట్లాడారు.కార్యక్రమంలో బొంతు పార్వతి, దుర్గా, సుభాషిణి, ఆనంతలక్ష్మి, విమల, మంగాలక్ష్మి, కనక దుర్గ తదితరులు పాల్గొన్నారు.

రాజోలు కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న చలో ఢిల్లీ చేపడుతున్నామని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పీతల రామచంద్ర రావు పిలుపునిచ్చారు. బుధవారం రాజోలు లో ఏప్రిల్ 5 చలో ఢిల్లీ కరపత్రాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రామచంద్ర రావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాసంపదనంతా పెట్టుబడిదారులు, కార్పొరేట్లు దోచుకుంటున్నారని ఆరోపించారు. దేశ ప్రజలపై ఎక్కువ పన్నులు మోపడంతో మధ్యతరగతి, సామాన్య ప్రజలు బతకలేని పరిస్థితి ఏర్పడిందని ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో రాజోలు శాఖ కార్యదర్శి బుంగ సత్యనారాయణ, తాడి శ్రీరాముర్తి, బళ్ల పర్వతాలు, గోగి సిద్ధార్థ పలువురు పాల్గొన్నారు.

పూర్తిస్థాయిలో తాగునీరు అందించేందుకు చర్యలు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

వేసవిలో గ్రామాల్లోని తాగునీటి ఎద్దడి ప్రాంతాలను ముందుగానే గుర్తించి, పూర్తిస్థాయిలో తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని ఎంపిడిఒ కెఎస్ గౌరీ కుమారి అన్నారు. ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం ప్రజాప్రతినిధులతో తాగునీటి ఎద్దడి పై తీసుకోవాల్సిన చర్యల కోసం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ పంట కాలువల మూసివేత అనంతరం ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచ్ లు మాట్లాడుతూ వేసవిలో తరచూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతోందని, ఈ కారణంగా గ్రామాల్లోని కుళాయిల ద్వారా పూర్తిస్థాయిలో తాగునీరు అందించాలంటే ప్రాజెక్టుల వద్ద జనరేటర్లు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తే ఆ ఖర్చును ఎవరు భరించాలని అందుకు నిధులు తమ పంచాయతీల్లో లేని కారణంగా ఆర్ డబ్ల్యుఎస్ ద్వారా ఇప్పించాలని అన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్‌లు కుంచే బుల్లియ్య, యర్రంశెట్టి రామచంద్ర రావు, పెయ్యల రాజకుమార్, చిక్కం పెదబాబు, నల్లా బాపండి, వాకపల్లి ఈశ్వరి, పంచాయతీ కార్యదర్శులు దాసరి కష్ణాజీ, వీధి సత్యనారాయణ, తిక్కిరెడ్డి రామకృష్ణ, పెట్టా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ గౌరీ కుమారి

గుర్తింపు లేని పాఠశాలల్లో చేరవద్దు

ప్రజాశక్తి- రామచంద్రపురం

ప్రభుత్వ గుర్తింపు లేని ప్రైయివేటు పాఠశాలల్లో విద్యార్థులు చేరవద్దని ఎంఇఒ ఎం.శ్రీనివాస్ తెలిపారు. రామచంద్రపురం మండలం ద్రాక్షారామలో గల శ్రీ చైతన్య హైస్కూల్‌కి, రామచంద్రపురం పట్టణం రత్నంపేటలో గల వివేకానంద పాఠశాలకు ఎటువంటి ప్రభుత్వ గుర్తింపులు లేవని ఆయన వివరించారు. 2023-2024 సంవత్సరానికి విద్యార్థులను ఎవరూ చేర్పించవద్దని గుర్తింపు ఉన్న పాఠశాలలో మాత్రమే ప్రవేశం పొందాలని సూచించారు. విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలన్నారు.


రక్తదానం చేస్తున్న 'ఎస్‌వి' కళాశాల విద్యార్థులు

డిగ్రీ కళాశాల విద్యార్థుల రక్తదానం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం స్థానిక వెంకటేశ్వర డిగ్రీ కళాశాల విద్యార్థులు బుధవారం పలువురికి రక్తదానం చేశారు. రక్తహీనత కు గురై అనారోగ్యంతో బాధపడుతున్న తవిటిక మరియమ్మ కుమార్తె లక్ష్మీ ప్రభుత్వ హాస్పిటల్ (ఏరియా) లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న వెంకటేశ్వరా కళాశాల యాజమాన్యం స్పందించి తక్షణమే రెండు ప్యాకెట్లు రక్తం, కొంత మేర నగదు,పండ్లు పంపిణీ చేశారు. కళాశాల యాజమాన్యాన్ని రాష్ట్ర రెవెన్యూ జెఎసి చైర్మన్ వాసా దివాకర్ అభినందించారు. అలాగే మంగళవారం సాయి విశ్వాస్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నల్లా మల్లేశ్వరరావు, కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న గుత్తుల వెంకేటేశ్వరరావు లకు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కెవిఅర్ఎన్.నరసింహా రావు, ప్రిన్సిపల్ కె.మనోహర్, ఆంధ్రసేవారత్న కరాటం ప్రవీణ్, డాక్టం కరాటం హేమావిజిత, కె.శ్రావణ్ దిలీప్, యాలంగి వరప్రసాద్, కరాటం సూరిబాబు, మురమళ్ళ శివ, నల్లా సతీష్, బొంతు చందు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'


లాభాల్లో ఉన్న ప్రభుత్వరంగ సంస్థలనే అమ్ముతారు కదా సార్..!!

బాధ్యతలను సజావుగా నిర్వర్తించాలి



వినియోగదారుల హక్కుల దినోత్సవంలో మాట్లాడుతున్న జెసి ధ్యానచంద్ర

ప్రజాశక్తి-అమలాపురం

వినియోగదారులు తమ హక్కులతోపాటు బాధ్యతలను సజావుగా నిర్వర్తిస్తే సమస్యలు అవే పరిష్కారం అవుతాయని జాయింట్ కలెక్టర్ హెచ్.ఎం.ధ్యాన్‌చంద్ర తెలిపారు. మార్చి 15 ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం పురష్కరించుకొని కొత్తపేట కన్స్యూమర్స్ ఆర్గనైజేషన్, కోనసీమ కన్స్యూమర్స్ ఆర్గనైజేషన్, ఫెడరేషన్లు, జిల్లా సివిల్ సప్లయ్ సహకారంతో బుధవారం ముమ్మిడివరం ఎయిమ్స్ కళాశాల సమావేశ మందిరంలో అవగాహన సదస్సు నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ప్రతి వినియోగదారులకు హక్కులతోపాటు బాధ్యతలు ఉంటాయన్నారు. వీటిని అమలుపరిచే బాధ్యత ఉందన్నారు. 30 సంవత్సరాల క్రితం గ్రామం, ప్రాంతాల్లో కేవలం నామమాత్రపు షాపులే ఉండేవన్నారు. నేటి ఆధునిక కాలంలో ప్రతిచోట సూపర్ మార్కెట్లు, చిన్న చిన్న షాపులు వస్తున్నాయన్నారు. మనకు కావలసిన వస్తువులు కొనుగోలు చేసే అవకాశం దొరుకుతుందన్నారు. ప్రతి వినియోగదారుడు తమకు కావలసిన వస్తువుల విషయంలో ధర, నాణ్యత, పరిమాణంలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ యంత్రాంగంతో పాటు వినియోగదారుల సంక్షేమ సంఘాల సేవలు వినియోగించుకోవాలన్నారు. మంచి ఆలోచనతో కోనసీమ కన్సుమర్స్ ఆర్గనైజేషన్ ఫెడరేషన్ వినియోగదారుల పట్ల చేస్తున్న సేవలను జెసి అభినందించారు. బాధ్యత అనేది ఇంటి నుంచే ప్రారంభం అవుతుందని విద్యుత్ బల్బు, ఫ్యాన్ స్విచ్చాఫ్ చేయడం, నీటిని వినియోగించే కుళాయి నాబ్ కట్టడం లాంటి వాటిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆన్లైన్ మార్కెట్ల ప్రభావం ఎక్కువగా ఉందన్నారు. ఫెడరేషన్ కోరిన విధం గా జిల్లాలో కన్స్యూమర్ కమిషన్ తోపాటు ఎంప్లాయిమెంట్ ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయం వచ్చే విధంగా జిల్లా యంత్రాంగం ద్వారా ప్రతిపాదనలు పంపి ఈ ప్రాంతంలో ఏర్పాటు అయ్యే విధంగా కృషి చేస్తామని తెలిపారు. కోనసీమ కన్స్యూమర్స్ ఆర్గనైజేషన్ ఫెడరేషన్ల అధ్యక్షుడు అరిగెల బలరామమూర్తి, జనరల్ సెక్రటరీ ఎస్ ఆదిత్యకిరణ్, జన విజ్ఞాన సమితి అధ్యక్షుడు ఐఆర్.సుబ్రహ్మణ్యం తదితరులు వినియోగదారుల హక్కులు, బాధ్యతలు చేపడుతున్న చర్యలపై సభ దృష్టికి తీసుకువచ్చారు. జిల్లాకు చెందిన లీగల్ మెట్రాలజి, ఫుడ్ సేఫ్టీ, సివిల్ సప్లయ్ అధికారులు కొనుగోలు సమయంలో తప్పనిసరిగా రశీదు పొందడం, నాణ్యత పరిణామాలపై సందేహాలు ఉంటే ప్రశ్నించడం వంటివి ప్రతి ఒక్కరు చేయా లన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. సమావేశంలో డిఎం సప్లయి కె.తులసి, డిఎస్ఒ పాపారావు, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.


స్వర్ణకార సంఘ నాయకులు సాయిబాబాను సన్మానిస్తున్న దృశ్యం

ఘనంగా సాయిబాబా పుట్టిన రోజు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం స్వర్ణకార సంఘం సీనియర్ నాయకులు డొంకాడ సాయిబాబా పుట్టినరోజు వేడుకలను బుధవారం స్థానిక రాఘవేంద్ర టవర్స్ (సుగ్గు కాంప్లెక్స్) దేవాంగుల వీధి వద్ద ఘనంగా నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ చెన్నమల్లేశ్వర స్వామి దేవాలయం మాజీ ధర్మకర్తగా సాయిబాబా అనేక సామాజిక కార్యక్రమాల్లో విశేష సేవలు అందించారన్నారు. అనంతరం సాయిబాబా ను దుశ్శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో తాళాబత్తుల చినబాబు, ఆరిపాక బాబి, ఇంజరుపు బ్రహ్మప్రకాష్, వీరిని శేషుబాబు, తాళాబత్తుల లక్ష్మణరావు, తాళాబత్తుల కొండ, అనుపోజు భగవాన్, భరిణికాని బాబు, ఓడూరి పని, వరద సత్తిబాబు, మానేపల్లి ప్రకాష్, మోగంటి ప్రకాష్, కె.నారాయణరావు, రాజు బ్రదర్స్, తదితరులు పాల్గొన్నారు.


కమిటీ సభ్యులతో అధ్యక్షురాలు రజని

నూతన కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అల్లవరం మండలం తూర్పులంక గ్రామంలో మాతా రమాబాయి అంబేద్కర్ మహిళా సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు పుణ్యమంతుల రజని ఆధ్వర్యంలో బుధవారం నూతన కమిటీ ఏర్పాటు చేశారు. కమిటీ అధ్యక్షురాలిగా కుంచే నాగమణి, వైస్ ప్రెసిడెంట్ మాకే దుర్గాభవాని, సెక్రటరీ దారా దివ్య, జాయింట్ ట్రెజరర్ లు కాశి లక్ష్మీదుర్గ, గూటం దుర్గ, ఆర్గనైజింగ్ సెక్రటరీలు పొలమూరి గిరిజ, దారా దుర్గా భవాని, గోగి మంగ, కుంచే మౌనిక, జల్లి మంగాదేవి లు ఎన్నికయ్యారు. వీరందరి చేత రజని ప్రమాణ స్వీకారం చేయించారు. సమావేశమునకు ముఖ్య అతిథిలుగా అల్లవరం ఎంపిపి యిళ్ళ శేషారావు, తూర్పులంక సర్పంచ్ కడలి గంగాజలం, ఎంపిటిసి సభ్యులు కుంచే చిన సత్యనారాయణ, ఉప సర్పంచ్ కాశి కరుణాకర రావు పాల్గొని నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మాతా రమాబాయి అంబేద్కర్ మహిళా సంఘం అనాతవరం, చిరగట్లపల్లి, చల్లపల్లి, కామరాజు పేట ,సరిపల్లి శాఖల సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి కుర్చీల అందజేత

ప్రజాశక్తి - అంబాజీపేట

పుల్లేటికుర్రు గ్రామదేవత పుంతలమ్మ ముసలమ్మ ఆలయానికి వక్కలంక సుబ్బలక్ష్మి జ్ఞాపకార్థం ఆమె కుమారుడు ఎన్‌టిఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య బుధవారం ఆరు కుర్చీలు బహూకరించినట్లు ఆలయ ఛైర్మన్ కీర్తి సత్యనారాయణ తెలిపారు. దాత బుల్లియ్యను మాజీ చైర్మన్ బల్ల రామారావు, కీర్తి శ్రీను, కానూరి మురళీ కష్ణ, అజ్జరపు పల్లయ్య, కైరం గోపి, యడ్లపల్లి తుక్కియ్యకాగిత వీర వెంకట సత్యనారాయణ అభినందించారు.

కాన్షీరామ్‌కు నివాళి

ప్రజాశక్తి-రాజోలు

బి.సావరం గ్రామంలో బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్షీరామ్ జయంతిని దళిత నాయకుడు నల్లి సునీల్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమలేసి నివాళులర్పించిన తర్వాత కాన్షీరామ్ విగ్రహానికి పూలమాలలేసి ఘన నివాళులర్పించారు. దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకుడు బత్తుల మురళీకృష్ణ, దళిత చైతన్య వేదిక సమన్వయ కర్త బత్తుల జనార్దన్ రావు దళిత నాయకులు తెన్నేటి నాగేశ్వరరావు, నల్లి వినోద్, తాడి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

'దళిత చైతన్య వేదిక' సేవలు అభినందనీయం


చింతపల్లిలో పరీక్ష సామగ్రి అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-రాజోలు

విద్యాభివృద్ధికి దళిత చైతన్య వేదిక చేస్తున్న సేవలు అభినందనీయమని సుగతి గీత ఉపకులాల సంఘ రాష్ట్ర అధ్యక్షులు, ఎ1 సేవా సమితి వ్యవస్థాపకులు చెల్లుబోయిన శ్రీనివాస్ అన్నారు చింతలపల్లి ప్రభుత్వ హైస్కూల్లో బుధవారం దళిత చైతన్య వేదిక నిర్వహించిన పే బ్యాక్ టు ద సొసైటీ ప్రోగ్రాంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనివాస్ దళిత చైతన్య వేదిక సమకూర్చిన పరీక్ష సామగ్రిని టెన్త్ విద్యార్థులకు అందించారు. మాట్లాడుతూ పదోవ తరగతి పరీక్షలకు సిద్ధమౌతున్న విద్యార్థులకు దళిత చైతన్య వేదిక పరీక్ష సామగ్రి పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. అనంతరం చింతలపల్లి సర్పంచ్ మట్టా ప్రసన్నకుమారి, స్కూల్ చైర్మన్ నల్లి నాగబాబు ఆధ్వర్యంలో శ్రీనివాస్‌ను, హెచ్ఎం దొంగ జానికి రామయ్యను, రిటైర్డ్ విద్యాధికారి జొన్నలగడ్డ గోపాలకృష్ణను సత్కరించారు. కార్యక్రమంలో దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకుడు బత్తుల మురళీకృష్ణ, వైస్ ఎంపిపి పొలుమూరి శ్యాంబాబు, దళిత చైతన్య వేదిక సమన్వయ కర్త బత్తుల జనార్ధనరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి సోడదాసు బాబురావు, జై భీం విజ్ఞాన సంఘ అధ్యక్షులు బత్తుల సరస్వతీ రావు, మోకా పార్వతి పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు పరీక్ష సామగ్రి


ద్రాక్షారామలో అట్టలు అందజేస్తున్న హెచ్ఎం

రామచంద్రపురం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ద్రాక్షారామలో 2012 బ్యాచ్ టెన్త్ విద్యార్థుల బృందం ప్రతి సంవత్సరం పదవ తరగతికి హాజరయ్యే విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందజేస్తారు. ఈ సంవత్సరం టెన్త్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు వీటిని అందజేశారు. ఈ పరీక్ష సామగ్రి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రధానోపాధ్యాయిని సుందరి అన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అక్రమ రొయ్యల చెరువుల పరిశీలన


పరిశీలిస్తున్న అధికారులు, గ్రామస్తులు

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం గ్రామంలో అక్రమంగా సాగవుతున్న రొయ్యల చెరువులను బుధవారం అధికారులు పరిశీలించారు. చేపల చెరువుల కంటూ అనుమతులు తీసుకొని వాటిలో రొయ్యల చెరువుల సాగు చేస్తూ కాలుష్యానికి కారణం అవుతున్న ఉప్పునీటి రొయ్యల చెరువులను వెంటనే మూసివేయాలని కె.గంగవరం గ్రామ దళితులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు దీనిపై 'స్పందన'లో వినతి పత్రం ఇచ్చారు. సంబంధిత అధికారులకు చర్యలు చేపట్టాలన్న ఆదేశాలతో మత్స్య శాఖ అధికారి డేవిడ్ రాజు, గ్రామ విఆర్ఒ ఆ చెరువులను పరిశీలించారు. రొయ్యల చెరువుల వల్ల భూగర్భ జలాలు పాడై తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యను పై అధికారుల దష్టికి తీసుకెళ్తానని ఎఫ్‌డిఒ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాలకూరి రామకష్ణ, కాశి లెనిన్ బాబు. పువ్వుల ఈశ్వరరావు. ముడే గణేష్, కాలకురి భానుచందర్, కాశీ సంధ్య బాబు , అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు వెంటపల్లి భీమశంకరం, చింత రాజారెడ్డి పాల్గొని తక్షణమే ఈ రొయ్యల తొలగించాలని డిమాండ్ చేశారు.

పారిశుధ్య పనులు వేగవంతం


పనులు పర్యవేక్షిస్తున్న శివల సర్పంచ్

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలో శివల గ్రామ పంచాయతీలో పారిశుధ్య పనులు వేగంగా చేస్తున్నామని సర్పంచ్ అనసూరి సాయిబాబు తెలిపారు. గ్రామంలో మెయిన్ రోడ్డు వెంబడి పేరుకుపోయిన చెత్తను ఆయన దగ్గరుండి తొలగించారు. అదేవిధంగా హై స్కూల్ పరిసర ప్రాంతాల్లోనూ, దుర్గమ్మ అమ్మవారి ఆలయం ఎదురుగా ఉన్న చెత్తను ట్రాక్టర్లతో పూర్తిగా తొలగిస్తున్నామని పారిశుధ్యం పై ప్రత్యేక దష్టి సారించామని ఆయన వివరించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.


129 మందికి వైద్యపరీక్షలు


వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ ప్రియాంక

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

తాతపూడి గ్రామ పంచాయతీ వద్ద బుధవారం నిర్వహించిన ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరంలో 129 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. అంగర పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ జె. ప్రియాంక ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫ్యామిలీ ఫిజిషి యన్ వైద్య శిబిరంలో పలు వ్యాధుల సంబంధించి గ్రామంలోనిఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. అవసరమైన వారికి రక్త పరీక్షలు చేశారు. పేదలకోసం ప్రభుత్వం ఉచితంగా ప్రవేశపెట్టిన వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తాతపూడి గ్రామ సర్పంచ్ గూటం శ్రావణి , ఎంపిటిసి సభ్యురాలు జిత్తుక వెంకటలక్ష్మి అన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు, హెల్త్ సూపర్‌వైజర్ పి. సురేష్, ఎంఎల్ హెచ్‌పి పి. దివ్య , 104 డిఇఒ ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్లు వి.వెంకటేశ్వర్లు, టి. రామకష్ణరావు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గృహసారథులు, సచివాలయ కన్వీనర్లకు అవగాహన


మాట్లాడుతున్న ఎంఎల్ఎ తనయుడు వికాస్

ప్రజాశక్తి - మామిడికుదురు(పి.గన్నవరం)

ఉడిమూడి లో మార్చి 18 నుంచి జరిగే కార్యక్రమానికి సంబంధించి సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు బుధవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన పి.గన్నవరం ఎంఎల్ఎ తనయుడు కొం డేటి వికాస్ మాట్లాడుతూ ప్రజలకు మరింత మెరుగైన సేవలందించడానికి గృహ సారథులు, కన్వీనర్లు వ్యవస్థను సిఎం జగన్ తీసుకువచ్చారన్నారు. పథకాలను గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు ప్రజలకు వివరించాలన్నారు. మండల జెఎసి కన్వీనర్ దొమ్మేటి దుర్గారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల అధ్యక్షులు నక్కా వెంకటేశ్వరరావు, సర్పంచ్ నూకపెయ్యి ప్రసన్న కుమార్, సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షులు తోలేటి బంగారు నాయుడు, సాధనాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు-ఘోరాలు

గోదావరిలో దూకి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-రావులపాలెం

రావులపాలెం గౌతమి గోదావరి వంతెనపై నుంచి బుధవారం గోదావరిలోకి దూకి ఒక వ్యక్తి మృతి చెందాడు. రామచంద్రపురం మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన దూళ్ళ సత్యనారాయణ(35) రావులపాలెం-జొన్నాడ వంతెన పై నుంచి దూకాడు. విషయం తెలుసుకున్న రావులపాలెం పోలీసులు నావపై వెళ్లి సుమారు అరగంట పాటు శ్రమించి అతనిని ఒడ్డుకు చేర్చారు. రావులపాలెం ఎస్ఐలు రమణ, సురేంద్ర, హైవే పెట్రోలింగ్ పోలీసులు వివిబి స్వామి, సిహెచ్ రామెష్వారావు, సిబ్బంది. అనంతరం ప్రథమ చికిత్స అందించి అనంతరం హైవే అంబులెన్స్ సిబ్బంది హైవే అంబులెన్స్ పై కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తాలూత అతను ఎవరినీ తెలియకపోవడంతో క్షతగాత్రుని పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు స్థానికులకు సమాచారం అందించారు. పరిస్థితి విషమించడంతో అతను మృతి చెందాడు. మృతుడు దూళ్ళ సత్యనారాయణ రామచంద్రపురం గ్రామస్థుడు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అతని తండ్రి రావులపాలెం పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చి ఫిర్యాదు ఇవ్వగా రావులపాలెం ఎస్ఐ రమణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాలికపై యువకుని అత్యాచారం

ప్రజాశక్తి - పెదపూడి

బాలికపై ఒక యువకుడు అత్యాచారానికి పాల్పడిన ఘటనలో యువకుడుపై కేసు నమోదు చేసినట్లు పెదపూడి ఎస్ఐ వి.వాసు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కైకవోలు గ్రామానికి చెందిన ఒక బాలిక స్థానిక జడ్పి ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతుంది. ఆమె ప్రతి రోజు సైకిల్‌పై పాఠశాలకు వెళ్లి వస్తుండగా అదే గ్రామానికి చెందిన ఇనకోటి రాజు అనే యువకుడు ఆమె పాఠశాలకు సైకిల్‌పై వెళ్లి వస్తుండగా మోటార్ బైక్‌పై వెంబడిస్తూ తాను నిన్ను ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని అసభ్యకరంగా ప్రవర్తించేవాడు. ఆగాను పొరుగు ఇళ్లు కావడంతో ఈ నేపథ్యంలో ఈ నెల 9వ తేదీ రాత్రి రాజు బాలికను ఆమె పెదనాన్న ఇంటి మేడపైకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న బాలిక తల్లిదండ్రులు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎస్ఐ కేసు నమోదు చేయగా కాకినాడ రూరల్ సీఐ శ్రీనివాసు దర్యాప్తు చేస్తున్నారని పోలీసులు తెలిపారు.

మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి కాజులూరు

యానం నుండి అక్రమంగా మద్యం తరలిస్తున్న వాసంశెట్టి శ్రీను నీ అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 12 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నామని తాళ్ళరేవు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సెబ్ ఇన్స్పెక్టర్ ఎం.వి.వి.బి. కుమార్ తెలిపారు. బుధవారం ఉప్పిమిల్లిలో తనిఖీలు చేస్తుండగా బస్ షెల్టర్ వద్ద అనుమానస్పదంగా ఉన్న పెదపూడి మండలం పెద్దాడ గ్రామానికి చెందిన వాసంశెట్టి శ్రీనును తణిఖీ చేయగా యానాం 12 కొనుగోలు చేసి పెద్దాడ తరలిస్తుండగా ఉప్పుమిల్లి వద్ద స్వాధీనం చేసుకుని అరెస్టు చేశామన్నారు. ఈ దాడిలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సిబ్బంది పాల్గొన్నారు.

వేధింపుల కేసులో వ్యక్తికి రిమాండ్

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వేధింపుల కేసులో ఏడు సంవత్సరాల తర్వాత ఒక వ్యక్తికి కొత్తపేట కోర్టు రిమాండ్ విధించింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. మండలంలోని ర్యాలీ గ్రామానికి చెందిన సజ్జ కృష్ణవేణి 2016 సంవత్సరంలో భర్త, అత్తమామలు కుటుంబ సభ్యులు వేధింపులు తాళలేక కిరోసిన్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆమె మరణ వాంగ్మూలం తీసుకుని కేసు నమోదు చేసిన పోలీసులు కృష్ణవేణి భర్త, అత్తమామలు బావగారు సత్తిబాబు తదితరులపై అప్పట్లో ఏడుగురుపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఆరుగురికి శిక్ష విధించారు. బావ అయిన సత్తిబాబు అప్పట్లో విదేశాలు వెళ్లిపోయాడు. అతను తిరిగి రావడంతో ఎస్ఐ సిహెచ్.సుధాకర్ బుధవారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

200 మందికి కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో కళాశాల సిబ్బందికి సంకురాత్రి ఫౌండేషన్ కాకినాడ శ్రీ కిరణ్ నేత్ర శస్త్ర చికిత్సాలయం సహకారంతో ప్రత్యేక కంటి వైద్య శిబిరాన్ని బుధవారం ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. పెద్దాపురం విభాగం వారి నేతత్వంలో సుమారు 200 మందికి ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆపరేషన్‌కు, మరికొందరిని కంటి అద్దాల కోసం సిఫార్సు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాస్ రెడ్డి ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ .ఐ.వి.వీరాంజనేయులు, విద్యార్థులను అభినందించారు. శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి పెద్దాపురం విభాగం డాక్టర్ కళ్యాణి బృందానికి కృతజ్ఞతలు తెలిపారు ఈ సేవా కార్యక్రమాల్లో డీన్లు ఎస్. రమాశ్రీ, జె.డి. వెంకటేష్, సుమారు 30మంది ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లు సహాయ సహకారాలు అందించారు.

'ఆయుష్మాన్' సర్వే వేగవంతానికి చర్యలు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

గ్రామాల్లో పెండింగ్‌లో వున్న ఆయుష్మాన్, ఎస్‌డిజి సర్వేలు వేగవంతానికి చర్యలు చేపట్టాలని గ్రామ వలంటీర్లను, సచివాలయాల సిబ్బందిని సామర్లకోట ఎంపిడిఒ డి.శ్రీలలిత ఆదేశించారు. బుధవారం వేట్లపాలెం- 3వ గ్రామ సచివాల యంలో సర్వేలపై గ్రామ కార్యదర్శి, సచివాలయా సిబ్బంది, వలంటీర్లతో సమీక్షించి సూచనలు ఇచ్చారు. గ్రామ కార్యదర్శి మోసే, సిబ్బంది, వలంటీరులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనుల పరిశీలన

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

వాకతిప్ప ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులను బుధవారం రాష్ట్ర వైసిపి నాయకులు రావు చిన్నారావు పరిశీలించారు. పిఠాపురం ఎంఎల్ఎ పెండెం దొరబాబు ఆదేశాలతో మొదట ఐదు గదుల స్లాబ్ పనులను పరిశీలించి నాణ్యతగా నిర్మించాలని కోరారు. ఆయన వెంట వాకతిప్ప సర్పంచ్ పాలని దొరబాబు, ఎంపీటీసీ దాకే నాగమహేశ్వరి రాజకుమార్, స్కూల్ కమిటీ చైర్మన్ పోతుల కోటారావు, ప్రధానోపాధ్యాయులు అరుణ కుమారి పాల్గొన్నారు.

యానాం వార్తలు

ప్రెసిడెంట్ గడువు పెంపు రద్దు చేయాలి

ఇప్పటి వరకు అవకతవకలపై విచారణ జరిపించాలి

- కోపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్ డైరెక్టర్స్



విలేకరులతో మాట్లాడుతున్న డైరెక్టర్లు

ప్రజాశక్తి - యానాం

యానాం కోపరేటివ్ స్టోర్స్ అధ్యక్షుడు, కమిటీ గడువు ఈ నెల 31తో ముగియనుండటంతో మరో మూడు నెలలు పెంచుతూ పుదుచ్చేరి కోపరేటివ్ డైరెక్టర్ బుధవారం జారీ చేసిన ఉత్తర్వులు రద్దు చేయాలని కోరుతూ కమిటీ డైరెక్టర్లు పలువురు స్థానిక పరిపాలనాధికారి మునిస్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు డైరెక్టర్లు విలేకరులతో మాట్లాడుతూ కోఆపరేటివ్ స్టోర్స్ అధ్యక్షుడు పొన్నాడ విఘ్నేశ్వరుడు ఎన్నిక సరైనది కాదని అప్పటినుండి తాము అనేక సార్లు ఫిర్యాదులు చేశామని ఆ కమిటీ డైరెక్టర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నెల 31తో తమ కమిటీ గడువు ముగియనుందని అయితే విఘ్నేశ్వరుడు తమకు వేరే కారణాలు చెప్పి సంతకాల చేయించుకుని కమిటీ కాలపరిమితిని పెంచే విధంగా పుదుచ్చేరి నుంచి అనుమతులు రప్పించుకు న్నారని తెలిపారు. ఆయన పదవీకాలంలో కోఆపరేటివ్ వ్యాపార లావాదేవీల్లో అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. సిబ్బందికి వేతనాలు ఇవ్వకపోగా కోఆపరేటివ్ లిక్కర్ షాపులకు రెన్యూవల్ చేయించ డానికి సైతం డబ్బు లేదనటం విడ్డూరంగా ఉందన్నారు. లక్షలాది రూపా యలు ఆదాయం వచ్చినట్లు రికార్డులు ఉన్నప్పటికీ తమ వద్ద ఒక్క రూపాయి కూడా లేదని ప్రెసిడెంట్ చెప్పడం కనీసం ఒక్క నెల జీతం అయినా ఇవ్వాలని సిబ్బంది కోరినప్పటికీ జీతాలకే కాదు ఈఎస్ఐ, పిఎఫ్ కట్టడానికి కూడా తమ వద్ద డబ్బులు లేవనడం దారుణం అన్నారు. ఈ మేరకు స్టోర్స్ అధ్యక్షుడి గా ఉన్న కాల పరిమితిలో మొత్తం జరిగిన వ్యాపార లావాదేవులపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని వినతిపత్రంలో పేర్కొన్నామని డైరెక్టర్లు మట్టపర్తి మంగ, నల్లానాగలక్ష్మి, సుబ్బలక్ష్మి, ఎండి బేగమ్ తదితరులు తెలిపారు.

ఫ్రెంచ్ లింకింగ్ ఛానల్ పరిశీలన


పిల్లంక కాలవను పరిశీలిస్తున్న ఆర్ ఏ ఓ మునిస్వామి

మంచినీటి సమస్యపై వస్తున్న ఫిర్యాదుల మేరకు బుధవారం ఆర్ఏఓ మునిస్వామి పిల్లంకలో ఉన్న ఫ్రెంచ్ లింకింగ్ ఛానల్‌ను పరిశీలించారు. అనంతరం యానాం సరిహద్దు అరటికాయలంకలో ఉన్న పంపింగ్ హౌస్‌ను అధికారులు ఏఇ కాళ్ల నాగరాజు, జెఇ యాళ్ళ వీరాస్వామి, జ్యోతిరాజుతో కలిసి ఆర్ఏఒ పరిశీలించారు.


వైద్య సేవలందిస్తున్న సిబ్బంది

వైయస్సార్ కంటి వెలుగు వైద్యశిబిరం

ప్రజాశక్తి - తాళ్లరేవు

కోరంగి పంచాయతీ బొడ్డు చిన వెంకటాయపాలెంలో బుధవారం వైయస్సార్ కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆప్తమాలజిస్ట్ సత్తిబాబు సుమారు 100 మందికి పరీక్షలు చేసి పదిమందిని కాకినాడ జిజిహెచ్‌కు శస్త్ర చికిత్స కై తరలించారు.90 మందికి ఉచితంగా వైయస్సార్ కంటి వెలుగు కళ్లజోళ్లు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొపనాతి లలిత, వైసిపి నాయకులు కొపనాతి నాగరాజు, ఎంఎల్‌హెచ్ పి.లక్ష్మీ సింధూజ, ఏఎన్ఎం. మాధవి, పంచాయతీ కార్యదర్శి రామరాజు, వార్డు సభ్యులు బర్రె కాట వేణి, సంగాడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


గొర్రగేదె మృతదేహం

రైతుల్లో వన్య ప్రాణుల భయం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఇటీవల మెట్ట ప్రాంతంలో రైతులకు ప్రజలకు నిద్ర లేకుండా చేసిన పెద్దపులి సంచారం సంఘటన మరువక ముందే పత్తిపాడు మండలం ఒమ్మంగి శరభవరం మధ్య సరుగుడు తోటల్లో అడవి గొర్రె మృతదేహం లభించటం ఆ ప్రాంతవాసులను భయాందోళనలు గురిచేస్తోంది. ప్రత్తిపాడు మండలం వొమ్మంగి గ్రామం నుండి శరభవరం వెళ్లే రహదారికి ఇరువైపులా గల సరుగుడు తోటల్లో గొర్రెగేదె రైతులు గుర్తించి అధికారులకు సమాచారం అందించారు. గతంలో పులి సంచరించిన ప్రాంతంలోనే గొర్రెగేది మృతదేహం లభించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఎక్కడైనా వేటగాళ్ల దాడికి గుర్రె తప్పించుకొచ్చిందా? లేక ఆహారం లభించక మృతి చెందిందా అనేది చర్చనీయాంశంగా మారింది. ఏది ఏమైనా మైదాన ప్రాంతంలో వన్య ప్రాణుల సంచారం ప్రజలను భయాందోళనకు గురిచేస్తోంది.

హక్కులపై అవగాహన ముఖ్యం

-వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ ప్రెసిడెంట్ రఘుపతి వసంత్ కుమార్


మేలుకొలుపు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వసంత్‌కుమార్

ప్రజాశక్తి - కాకినాడ

ఇంధన వనరులను సద్వినియోగం చేసుకోవడంతో పాటు వినియోగదారుల హక్కులపై ప్రజలు అవగాహన పెంపొందించుకోవాలని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ ప్రెసిడెంట్ సీహెచ్ రఘుపతి వసంత్ కుమార్ అన్నారు. జిల్లా వినియోగదారుల సమాచారకేంద్రం, జిల్లా వినియోగారుదారుల సమాఖ్య, జిల్లా పౌరసరఫరాలు, యువజన సర్వీసులు, పీ.ఆర్.గవర్నమెంట్ డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని స్థానిక పీ.ఆర్.కళాశాలలో నిర్వహించారు. కార్యక్రమానికి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ ప్రెసిడెంట్ సీహెచ్ రఘుపతి వసంత్‌కుమార్, సభ్యులు చక్కా సుసి, చాగంటి నాగేశ్వరరావు, మైనారిటీ సంక్షేమ అధికారి, ఇన్‌ఛార్జ్ సెట్రాజ్ సీఈవో షేక్ ఇమ్రాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఆర్.రమేష్, లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ సరోజిని తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వసంత్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరం వినియోగదారులమేనని, నిత్య జీవితంలో రోజూ ఏదో ఒక వస్తువును కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. మార్కెట్లో లభించే వివిధ రకాల వస్తువుల నాణ్యత, సరైన ప్రమాణాలతో రూపొందాయా అనే అంశంపై వినియోగదారులు దృష్టిసారిం చాలన్నారు. సెట్రాజ్ సీఈవో షేక్ ఇమ్రాన్ మాట్లాడుతూ స్వచ్ఛమైన ఇంధన పరివర్తనల ద్వారా వినియోగదారులకు సాధికారత కల్పించడం అనే ఇతివత్తంతో ఈ సంవత్సరం వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. డి.చిన్నారావు, జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం (డీసీఐసీ) కన్వీనర్ భమిడి శివమూర్తి శుద్ధ ఇంధనం, ప్రత్యామ్నాయ ఇంధన వనరుల ప్రాముఖ్యం, వినియోగదారుల హక్కులపై కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రూపొందించిన మేలుకొలుపు పుస్తకాన్ని, కరపత్రాన్ని గౌరవ అతిథులు ఆవిష్కరించారు. సమావేశంలో డీసీపీసీ సభ్యులు అడ్వొకేట్ కొమ్మూరి శ్రీనివాసరావు, సీసీసీ రాజు, భమిడి పవన్ చైతన్య, కళాశాల అధ్యాపకులు తెలిపారు. **పెద్దాపురం:** వినియోగదారుల చట్టంపై అవగాహన పెంచుకోవడం ద్వారా వినియోగదారుల హక్కులు పరిరక్షించబడతాయని వినియోగదారుల కమిషన్ చైర్మన్ చెరుకూరి వసంత కుమార్ అన్నారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణ దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఒ జె సీతారామారావు అధ్యక్షతన జరిగిన సదస్సులో వసంతకుమార్ ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ సందర్భంగా వినియోగదారుల చట్టంపై అవగాహన కల్పించే మార్చి నెల మ్యాగజైన్‌ను సదస్సులో ఆవిష్కరించి అందరికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల కమిషన్ కమిటీ సభ్యులు చాగంటి నాగేశ్వరరావు, చెక్కా సుశి, శ్రీనివాస రావు, భళ్ళమూడి సూర్యనారా యణ మూర్తి, తూనికలు కొలతలు శాఖ ఇన్‌స్పెక్టర్ ఎల్.మోహన్, పెద్దాపురం వినియోగదారుల ఫోరం కార్యదర్శి మండవిల్లి భాస్కర్రావు, సభ్యులు కె. సుధాకర్, టి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

10 ఎలక్ట్రికల్ వాహనాల దగ్ధం

బ్యాటరీకి ఛార్జింగ్ పెడుతుండగా అంటుకున్న మంటలు : రూ.12 లక్షల ఆస్తి నష్టం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఎలక్ట్రికల్ వాహనం బ్యాటరీ చార్జింగ్ పెడుతుండగా చెలరేగిన మంటలతో భారీ స్థాయిలో పొగతో కూడా మంటలు ఎగసిపడ్డాయి. చుట్టూ జననివాసం మధ్య జరిగే ఈ ప్రమాదంలో సకాలంలో స్పందించిన అగ్నిమాపక అధికా రులు మంటలను అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది. కాకినాడ ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద సరళ ఆటోమొబైల్స్‌లో బుధవారం మధ్యాహ్నం షో రూమ్‌కు వచ్చిన వాహనానికి సిబ్బంది వాహనానికి సంబంధించిన బ్యాటరీకి చార్జింగ్ పెడుతుండగా ఆకస్మాత్తుగా పొగ వచ్చి బ్యాటరీ పేలడంతో భయంతో షాపులో ఉన్న సిబ్బంది బయటకు పరుగులు తీశారు. ఈ బ్యాటరీలను సాధారణంగా లిథియం అయాన్ అని పిలుస్తుంటారు. ఇవి పెట్రోల్ కన్నా ప్రమాదకరం కావడంతో, పేలిన బ్యాటరీ నుంచి వచ్చిన మంటలు ఇతర వాహనాలకు అంటుకున్నాయి. దీంతో షాపులో ఉన్న పది వాహనాలకుపైగా మంటల్లో చిక్కుకొని పూర్తిగా దగ్ధమయ్యాయి. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు సాలలిపేట ఎఫ్‌డిఒ ఏసుబాబు ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు. సుమారు 12 లక్షలకు పైగా ఆస్తి నష్టం జరిగిందని అధికారులు అంచనా వేశారు. ఘటనపై కాకినాడ టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.


బ్యాటరీ కి ఛార్జింగ్ పెడుతుండగా అంటుకున్న మంటలు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - కోటనందూరు

తుని పట్టణంలో ఒకటవ వార్డులో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ ఏలూరు సుధారాణి బుధవారం రూ.20 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మంత్రి దాడిశెట్టి రాజా గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పర్యటించగా ప్రజల నుండి వచ్చిన సమస్యల పరిష్కారానికి రూ.20 లక్షల నిధులు ఆ పరిధిలో ఉన్న సచివాలయానికి కేటాయించినట్టు తెలిపారు. రూ.16 లక్షలతో సీసీ రోడ్లో నిర్మాణానికి, రూ.నాలుగు లక్షలతో తాగునీటి ఎద్దడి తీర్చడానికి పబ్లిక్ కుళాయిల పైపులైను నిర్మాణ పనులకు తుని పట్టణ చైర్‌పర్సన్ సుధారాణి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో తుని కో ఆప్షన్ సభ్యులు ఏలూరు బాలు, వైస్ చైర్‌పర్సన్ పామర్తి మహేష్, రేలంగి రమణ గౌడ్, బోడపాటి శ్రీను, షేక్ క్వాజా, తుని మున్సిపాలిటీ కమిషనర్ ప్రసాద్ రాజు, కౌన్సిలర్ వారధి జ్యోతి పాల్గొన్నారు.


శంకుస్థాపన చేస్తున్న చైర్‌పర్సన్ సుధారాణి

మట్టి లారీలను అడ్డుకున్న గ్రామస్తులు

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్ళరేవు మండలం తాళ్లరేవు పంచాయతీ చెరువుగట్టు సెంటర్ సమీపంలో మెయిన్ రోడ్డుపై వెళుతున్న మట్టి లారీలను గ్రామస్తులు అడ్డుకున్నారు. కాజులూరు మండలం శీలలంక ప్రాంతం నుంచి తాళ్ళరేవు మండలం మీదుగా వెళుతున్న మట్టి లారీలు ప్రమాదకరంగా మారాయనీ, గ్రామస్తులు బుధవారం రాత్రి లారీలను అడ్డుకున్నారు. లారీ డ్రైవర్ దురుసుగా ప్రవర్తిస్తూ గ్రామస్తుల పట్ల దుర్భాషలాటంతో తాళ్ళరేవు చెరువుగట్టు సెంటర్లో బుధవారం రాత్రి కొంత ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఈ సందర్భంగా కాజులూరు మండలం శీలలంక గ్రామానికి చెందిన పలువురు వ్యక్తులు లారీని అదుపులోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంఘటన స్థలానికి కోరంగి ఎస్ఐ శ్రీనివాస్ కుమార్ చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. లారీ డ్రైవర్‌పై చర్యలు తీసుకుంటామని, ఎస్ఐ తెలపడంతో గొడవ కొంతమేరకు సద్దుమణిగింది.


మట్టి లారీని అడ్డుకున్న తాళ్లరేవు గ్రామస్తులు

టిడిపి నేతలపై దాడులకు ఖండన

ప్రజాశక్తి-కొత్తపేట

నియోజకవర్గ వ్యాప్తంగా మట్టి, ఇసుక, మద్యం అక్రమ తవ్వకాలు, అమ్మకాలతో రూ.కోట్ల దోచుకున్న కొందరు వైసిపి నాయకులు టిడిపి నేతలపై దాడులకు పాల్పడుతున్నారని మండల అధ్యక్షుడు కంఠం శెట్టి శ్రీనివాసరావు, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి అన్నారు. బుధవారం వాడపాలెం బండారు స్వగృహం నందు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంగళవారం రాత్రి రావులపాలెం మండలం కొమరాజులంకలో టిడిపి నేత గుర్రాల నాగభూషణం ఇంటిపై కొమరాజులంక సర్పంచ్ అనుచరులు దాడికి పాల్పడటాన్ని ఖండిస్తున్నామన్నారు. దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో వాడపాలెం గ్రామ సర్పంచ్, త్సామా బాబు, కొత్తపేట నియోజకవర్గం ఎస్‌సి సెల్ అధ్యక్షుడు..పల్లి ఏసు వానపల్లి మాజీ ఉప సర్పంచ్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. **రావులపాలెం** అధికారం అడ్డుపెట్టుకుని వైసిపి నాయకుల ఆగడాలు రోజురోజుకీ పెరిగి పోతున్నాయని ఇళ్లపై దాడులకు దిగుతున్నారని కొత్తపేట నియోజక వర్గ టిడిపి నాయకులు విమర్శించారు. రావులపాలెం మండలం కొమరాజులంకలో టిడిపి నాయకులు మాట్లాడుతూ అధికారం అడ్డుపెట్టుకుని మట్టి మాఫియా చెలరేగిపోతోందని ఆరోపించారు. మంగళవారం రాత్రి మాజీ సర్పంచ్ గుర్రాల నాగభూషణం ఇంటిపై జరిగిన దాడిని టిడిపి నాయకులు ఖండించారు. దీనిపై జిల్లా ఎస్‌పికి టిడిపి నాయకులు ఫిర్యాదు చేశారు. గ్రామాలలో ఉన్న పట్టా భూముల్లో మట్టిని అక్రమంగా తరలిస్తుంటే కొమరాజులంక మాజీ సర్పంచ్, గ్రామస్తులు కలిసి న్యాయస్థానన్ని ఆశ్రయించారని తెలిపారు. న్యాయస్థానం ద్వారా మట్టి మాఫియా కు అడ్డ తగులుకోవడంతో ఇళ్లపై దాడులకు దిగి భయభ్రాంతులకు గురిచేసి వారు పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో నాయకులు ఆకుల రామకష్ణ, గుత్తుల రాంబాబు, కంఠంశెట్టి శ్రీను, ధర్నాల రామకష్ణ, బండారు సత్తిబాబు, ముత్యాల బాబ్జి సయ్యపరాజు రామకష్ణంరాజు, చిలువూరి సతీష్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటికి చేరిన యువకుడు

ప్రజాశక్తి-మండపేట

మండపేట పట్టణంలో ఈ నెల 9న అదృశ్యమైన యువకుడు బుధవారం ఇంటికి చేరాడు. తూర్పుగోదావరి జిల్లా కాజులూరు మండలంలోని దుగ్గుదూరు గ్రామానికి చెందిన కొల్లి ప్రేమ కుమార్ తండ్రి కొల్లి ఇజ్రాయేలుతో కలిసి మండపేటలో దళితపేటలో ఉన్న బంధువులను చూసేందుకు ఈనెల 9న ఉదయం వచ్చాడు. తిరిగి సాయంత్రం ఐదు గంటలకు మండపేట నుండి తిరిగి తన ఇంటికి వెళ్ళే క్రమంలో అదృశ్యమయ్యాడు. దీంతో అతని బంధువులు దినపత్రికలు, సోషల్ మీడియాలోనూ అతని ఫోటో షేర్ చేసి ఆచూకీ తెలపాలని కోరడంతో స్పందించిన కొందరు యానాంలో ఉన్నట్లు చెప్పడంతో బంధువులు అక్కడికి వెళ్లి అతను తీసుకువచ్చారు. ఆచూకీ తెలిపిన వారికి బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.